తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శనివారం
20 సెప్టెంబర్ 2025

పేజీలు : 8



Follow :

## స్వచ్ఛత డ్రైవ్‌తో మారనున్న పట్టణ ఇమేజ్

### మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా మార్చే లక్ష్యంతో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హనుమంత రెడ్డి అన్నారు.శుక్రవారం కొత్త బస్టాండ్ పరిసరాల్లో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కోరారు.ఎవరు రోడ్లపై చెత్త వేయకుండా తడి చెత్త పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. పట్టణం శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్య మవుతుందని చెప్పారు.పరిశుభ్రమైన వాతావరణం వల్ల వ్యాధులు తగ్గి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని గుర్తు చేశారు. స్వచ్ఛతను మున్సిపల్ సిబ్బంది మాత్రమే చూసుకోవాల్సిన బాధ్యత గా భావించకూడదని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద ప్రారంభమైన పరిశుభ్రతే పట్టణానికి ప్రతిష్టత కలిగిస్తుందన్నారు. స్వచ్ఛత ఒక క్రమశిక్షణ, ఒక సంస్కారమని ఈ విలువలను ప్రతి ఒక్కరు పాట ిస్తేనే సూర్యాపేట పట్టణం రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా నిలుస్తుం దని పేర్కొన్నారు.క్లీనింగ్ డ్రైవ్‌లో భాగంగా ప్రధాన రహదారులు, బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రపరిచారు.స్వచ్ఛత ఈ సేవ వంటి కార్యక్రమాల ద్వారా పట్టణ ఇమేజ్ మారుతుందని, పర్యాటకులు, బాహ్య సందర్శకులు సూర్యాపేట పరిశుభ్రతను గుర్తించి ప్రశంసించే రోజు దూరంలో లేదని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజరు జి.లక్ష్మి నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ , డిప్యూటీ ఇంజనీర్ సత్యారావు,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉయ్యాల సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్‌లో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

### ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 24 వరకు అవకాశం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఇంటర్ లో ప్రవేశాలకై దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కేంద్రంలోని ఆదిత్య డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ రాగం రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎలాంటి అపరాధ కోసం లేకుండా ఓపెన్ టెన్త్, ఇంటర్ లో ప్రవేశాలకు ఈ నెల 24వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు.చదువును మధ్యలో మానేసిన వారు పదవ తరగతి పూర్తి చేసే అవకాశం కలదన్నారు.ఎలాంటి విద్యార్హత లేకున్న 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు 10వ తరగతి పరీక్షలు రాసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై రెగ్యులర్ ఇంటర్ చదివి ఫెయిలైన వారు ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు.ఆసక్తి ఉన్న వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఇండియన్ బ్యాంక్ సమీపంలో గల తమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. సెల్ నెంబర్స్ 9291627195, 9494443984 లలో కూడా సంప్రదించవచ్చని అన్నారు.

## బంగారు, వెండి వస్తువులను దొంగలించిన వ్యక్తులను పట్టివేత


### హుజూర్ నగర్ ఎస్సై బండి మోహన్ బాబు



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ఇటీవల హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో బంగారు, వెండి వస్తువులను దొంగలించిన వ్యక్తులను పట్టుకున్నట్లు హుజూర్ నగర్ ఎస్ఐ మోహన్ బాబు తెలిపారు. శుక్రవారం ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం గత 20 రోజుల క్రితం గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ నందు, అదే రోజు గోపాలపురం గ్రామం నందు పేరూరి భాగ్యరాజు తండ్రి శ్రీనివాసు అతని ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు తన ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోని బంగారు, వెండి వస్తువులను దొంగలించారు. ఆ విషయంలో హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 178/2025 నందు కేసు నమోదు కాగా, ఆ కేసు శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో కోదాడ టౌన్ శివారు ప్రాంతంలో ఇద్దరు నేరస్తులు సంచరిస్తున్నరని నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి ఒక కారును సీజ్ చేయడం జరిగింది. ఆ ఇద్దరి వ్యక్తులను రిమాండ్ చేసి గౌరవ కోర్టునందు హాజరపరచడం జరిగింది. ఆ నేరస్థుల వివరాలు 4వ నేరస్థుడు బులసార గంగా శివ సాయి, యుగంధర్ ఏ సాయి తండ్రి నాగేశ్వరరావు వయస్సు: 30 సంవత్సరాలు, దొండపాడు గ్రామం. శనివారపేట మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 5వ ముద్దాయి మూసినదా గౌరీ మల్లేశ్వరి, వెంకటేష్ ప్రసాద్, వృత్తి: ఎల్.ఎల్.బి విద్యార్థి, బృందా వనం కాలనీ, ఇంద్రపాలెం, కాకినాడ ఆంధ్ర ప్రదేశ్ లు అని తెలిసింది. ఈ నేరంచేసిన మిగిలిన నేరస్థులని కూడా త్వరలో పట్టుబడి చేసి కేసు పూర్తి చేస్తామని హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు తెలిపారు.

## యువకుడు పై ఎస్సీ ఎస్టీ ఫోక్సో యాక్ట్ నమోదు..

**మర్రిగూడ, సెప్టెంబర్ 19(జనంసాక్షి)** యువకుడు పై ఎస్సీ ఎస్టీ ఫోక్సో యాక్ట్ నమోదు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన అశోక్ వయసు 33 సంవత్సరాలు అనే యువకుడు బాలికపై ఏప్రిల్ నెలలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు, శు క్రవారం దేవరకొండ ఏఎస్పీ మౌనిక సంఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. వీరి వెంట నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు. మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి ఉన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

### ఉపాధ్యాయ వృత్తి గురుతరమైనది :మందుల సామేలు.. శాసనసభ్యులు



**తుంగతుర్తి సెప్టెంబర్ 19 (జనంసాక్షి)** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తులో తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. తల్లి తండ్రి తర్వాత సమాజం గురువులకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఉత్తమమైన బోధనలు అందించి తల్లిదండ్రుల ప్రశంసలు పొందాలన్నారు. నేటి విద్యార్థులకు చదువు చెప్పడమే కాకుండా వారిని సన్మార్గంలో నడిపించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లా పరిషత్ వెలుగు పల్లి ప్రధానోపాధ్యాయురాలు జి ఉషారాణి. కెన్ విఘ్నేశ్వరి. కే సుజాత. ఏ నరేందర్. కే కల్పన. పి కార్తీక్ రెడ్డి. కే వెంకట్ రెడ్డి. కే సునీత. ఎండి ఆశ్ర పర్వీన్. ఎం నాగేశ్వరి. టి వెంకట్ రాములు. బి ఉమారాణి. బి ధనలక్ష్మి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య. తాసిల్దార్ దయానంద్. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. జిల్లా నాయకులు రేగటి రవి. సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్. పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు. పెద్ద బోయిన అజయ్. కొండరాజు. దాసరి శ్రీను. కలకోట మల్లేష్. గంగరాజు. తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్ర పాల ముత్యాలమ్మ దేవస్థాన నిర్మాణముకు సమావేశం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో ఆనాదిగా పూజలు అందుకుంటున్న ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి నూతనంగా దేవస్థాన నిర్మాణానికి సంబంధించి పలు కుల సంఘాలు దేవస్థానం ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుమ్మరులు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి ప్రతి సంవత్సరం ఘనంగా అన్ని కులాల వారు పెద్ద సంఖ్యలో భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా గ్రామ దేవతలను కొలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దీనిలో భాగంగా గుడి నిర్మాణం కు త్వరలో కమిటీని ఏర్పాటు చేసుకొని గుడి నిర్మాణానికి పూనుకుంటామని తెలిపారు. విజయ దశమి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సెప్టెంబర్ 22వ తేదీన శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. దీనికిగాను త్వరలో ఉత్సాహ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 2వ తేదీన ఘనంగా దసరా ఉత్సవం ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ యొక్క సమావేశంలో పలు కుల సంఘాల పెద్దలు చింతకింది అంజయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎరుకల భీమయ్య గౌడ్, ఎర్రసాని సతీష్ యాదవ్, ఎరుకల నరేష్ గౌడ్, చింతకింది శేఖర్ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్,పల్చం ఉత్తరయ్య ముదిరాజ్, పాశం రామాంజనేయులు ముదిరాజ్, పాలకుర్ల స్వామి గౌడ్, ముత్యాల మోహన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఎల్లంకి పాండుగౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, చెరుకు శివ గౌడ్, మారుపాక నాగరాజు, మారుపాక నరేష్, పల్చం సత్యం, లోకమోని మల్లేష్, సురిగి రాములు, భరత్ కుమార్, నరసింహ చారి, అనంతుల నరసింహ, ఎరుకల రాములు, రాజపేట శ్రీశైలం, ఎరుకల వెంకటేశం, మహిళలు ఆవుల అండాలు, బాలమణి, మారుపాక యాదమ్మ, కేతమ్మ, శాలివాహన సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీ యూనివర్సిటీ టీపిడిఎంఏ జాయింట్ సెక్రటరీగా ప్రవీణ్ రెడ్డి నియామకం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**



ఉమ్మడి నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ తెలంగాణ డిగ్రీఅండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టిపిడిఎంఎ) జాయింట్ సెక్రటరీగా నేరేడుచర్ల పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాలకు చెందిన కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. చౌటుప్పల్ లో జరిగిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిపిడిఎంఏ జిల్లా కార్యవర్గ సమావేశంలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా 2025 -27 విద్యా సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో టిపిడిఎంఏ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా, సూర్యాపేట జనరల్ సెక్రటరీగా పని చేసిన తనను తిరిగి నూతన కార్యవర్గంలో నియమించడం సంతోషదాయకమని అన్నారు. జాయింట్ సెక్రెటరీగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు బి.సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాద రామకృష్ణ, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణలో జనసేనా పార్టీ బలోపేతం అయ్యే విధంగా ముందుకుపోతాం

హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు



**నేరేడుచర్ల (జనంసాక్షి):** రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా జనసేన పార్టీ బలోపేతం అయ్యే విధంగా పవన్ కళ్యాణ్ ఆలోచనలు ఉన్నాయి అని ఆ విధంగా ముందుకు వెళు తున్నట్లు.హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల లో ఆయన మాట్లాడుతూ,టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా,హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ ఆలయ చైర్మన్ గా నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్చార్జ్ శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.నేమూరి శంకర్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ వెంట ఉంటూ జనసేన పార్టీ ఇంచార్జి గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ,ఎన్నో పోరాటాలు, ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారని, పార్టీ నిర్మాణ దశ నుండి కష్ట పడి పని చేస్తున్న వ్యక్తి అలాంటి వ్యక్తిని పవన్ కళ్యాణ్ గుర్తించి ఈ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, కాటికం గోపాల్,శివ, వాసు, మట్టయ్య, ప్రసాద్, అర్జున్, వెంకన్న, అభి, జనసైనికులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



తుంగతుర్తి సెప్టెంబర్ 19 (జనం సాక్షి)
ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75 వ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా15 రోజులపాటు సేవాపక్షం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మేరకు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించి పిచ్చి చెట్లను తొలగించి పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరిన్ని సేవలు అందించాలని,భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశం గా ఉండే విదంగా మోడీ గారు అహర్నిశలు కృషి చేయాలని ఆకాంక్షించారు , రాబోయే రోజుల్లో కూడా దేశ ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వంమే ఉండాలని కోరుకుంటున్నారు అని, దేశంలో ఏ పల్లెకు వెళ్లిన పట్టణాలకు వెళ్లిన మోడీ అనే నినాదం గట్టిగా వినపడుతుంది అని అన్నారు ప్రజల దీవెనలు మోడీ ఉన్నన్ని రోజులు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన దేశం కోసం దర్మం కోసం పనిచేసే నరేంద్ర మోడీ ని ఏమీ చేయలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గడ్డం ఉప్పలయ్య గారు, కార్యక్రమ కన్వీనర్ సత్యనారాయణ గారు, కో కన్వీనర్ లింగస్వామి, వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్,మండల ప్రధాన కార్యదర్శి సంకృ నాయక్, బండరామారం గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,బీజేవైఎం నాయకులు నరేష్,మధు, ఉపేందర్,నరేందర్, తదితరులు పాల్గొన్నారు..



## మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన

**రామన్నపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. విద్యార్దులు దసరా సెలవుల సందర్భంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్దులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

### ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డి , బొల్లెపల్లి కుమార్ కు సన్మానం చేసిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వి. గౌడ్

**భువనగిరి, సెప్టెంబర్ 19(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన బొల్లెపల్లి కుమార్ కు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి, కుమార్ లు మాట్లాడుతూ మమ్ములను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమాకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మరియు జిల్లా పరిధిలోని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి గౌడ్, అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డి, న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి, నక్కల మల్లేశం, నరసింహ యాదవ్, బబ్బురి హరినాథ్, కేశవరెడ్డి, విద్యాసాగర్, జంగారెడ్డి, రాంమ్ రెడ్డి, జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సిహెచ్. ఐలయ్య, బొమ్మ వెంకటేష్, కుక్కదువు కృష్ణ, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు..!

- ❍ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ❍ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
- ❍ ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం
- ❍ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి,గుడిపల్లి మండలంలోని జి.బీమనపల్లి గ్రామల కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు.సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారి పోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు.కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు.అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు,రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు.ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు.వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యంగులు,వృద్ధులకు,బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయ జమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు.నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేం దుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి,నాయకులు బొడ్డుపల్లి మహేందర్,మాజీ సర్పంచ్ నరేందర్,ఎర్ర యాదగిరి, రాయనబోయిన శ్రీను, నార్య, దామోదర్,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా దాసరి బాలరాజ్ నియామకం



**కనగల్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
ధర్మ సమాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి డి. ఎస్. పి జిల్లా అధ్యక్షులు తలారి రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సమావేశంలో మండల ఇంచార్జ్ శంకర్ అధ్యక్షతన మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా దొరేపల్లి గ్రామానికి చెందిన దాసరి బాలరాజును నియమించినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా రవి, కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా విజయ్ కమిటీ సభ్యులుగా వెంకటేష్, దిలీప్, నాగయ్య, జానయ్య, నవీన్ లతోపాటు మరికొంతమందిని ఎన్నుకున్నట్లు తెలియజేశారు. గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన పుల్లెంల పరమేష్ జిల్లా కమిటీ నెంబర్ గా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరకంటి కళ్యాణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏనుభాముల అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

**ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి)**
మండలంలోని ఏనుభాముల గ్రామంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, స్థూలకాయ నివారణ చక్కెర, నూనె వినియోగం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పోషక విలువలు కలిగిన ఆహారం, ఆహార పదార్థాలు, ఆకుకూరలు, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు, పిల్లలకు వివరించారు. అంగన్వాడి కేంద్రంలో 18 రకాల వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాల్లను అధికారులు సందర్శించి స్థానిక అంగన్వాడీ టీచర్లు స్వర్ణలత, అనితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. ధారాసింగ్ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీవాణి, అంగన్వాడి సూపర్వైజర్లు అన్నపూర్ణ, విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి ఖాన్, గ్రామ నాయకులు గౌస్ పాషా, శాంతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆఫీస్ లో సీఎం చిత్రపటాన్ని పెట్టిన నాయకులు

**ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి):**
మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామపంచాయతీ ఆఫీసులో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు వీరబోయిన వెంకన్న, ప్రదాన కార్యదర్శి గంపల కరుణాకర్ లు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రిని అందరం గౌరవించుకోవలసిన అవసరం ఉందని అందులో భాగంగానే ప్రతి గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దీప్తి, నాయకులు చింతపల్లి సాయికుమార్, పట్టేటి చందు, పురం అలెగ్జాండర్ గంపల సుందర్. గంపల అనిల్. గంపల సునీల్. గాజుల సురేష్. నాగలి మధు తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

### వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఎస్ సంజయ్

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 19(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినస్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్ పిఎ -2025) జాతీయ కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఎస్ సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు కిశోర బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం అందజేయాలి నిర్లక్ష్యంతో నిర్వహిస్తున్న ఎస్ఎన్ఎస్ పిఎ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాములపాడు తాజా మాజీ ఎంపీటీసీ యాతం కళింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు హరికృష్ణారెడ్డి, రావు. వెంకట్ రెడ్డి, డాక్టర్. సిహెచ్.వనిత, గైనకాలజిస్ట్, ఎస్ఎస్ సంజయ్ కుమార్, డాక్టర్ ఎ. సత్యనారాయణ తోపాటు వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బది తదితరులు పాల్గొన్నారు.






## సేవా కులాల హక్కుల కోసం ఐక్యత

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):**
భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సేవా కులాలకు గౌరవం కల్పించాలనే ఉద్దేశ్యంతో కుల వృత్తిదారుల సమ్మేళనం నిర్వహించారు. పుట్టిన నుండి చనిపోయే వరకు ప్రతి శుభ, అపశుభ కార్యక్రమాల్లో శ్రమించి సమాజానికి అండగా నిలుస్తూ ఎటువంటి గౌరవం పొందని శాలివాహన, రజక, నాయి బ్రాహ్మణ, మాదిగ (డప్పు, కొమ్ము), కాటికాపరి (బేగరి), బైడ్ల వర్గాలు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సబ్బండ వర్గాల పనివారు సమావేశమై, తమ వృత్తులపై జరుగుతున్న అన్యాయాలను ఖండించారు. తాపీ పనివారల సంఘ భవనంలో ఏర్పాటైన సమావేశంలో వృత్తి పనివారుల ఐక్య కార్యాచరణ సమితిని ఏర్పాటు చేసుకున్నారు. వారి వృత్తులకనుగుణంగా ధరలను నిర్ణయించి, ఈ నెల 20వ తేదీ నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇకపై వృత్తి కులాల శ్రమను దోచుకునే వారిని సమైక్యంగా ఎదుర్కొని, న్యాయమైన హక్కులు సాధించేందుకు సంఘటితంగా పోరాడతామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# రాష్ట్రానికి కావలసిన యూరియాని అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



మునగాల, సెప్టెంబర్ 19( జనంసాక్షి):
జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం పై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియాఅందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపారా పంపిన ప్రతిపాదనలకుఅనుగుణంగా ప్రభుత్వం యూరియాను జిల్లాకు కేటాయించిందా? ప్రభుత్వం యూరియాను జిల్లాకు సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యూరియాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారని, పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక నెల 15 రోజులకు యూరియా వస్తే రైతులకు ఏమి ఉపయోగం ఉంటుందని అన్నారు. యూరియాను పిఎసిఎస్ ల ద్వారా కాకుండా ప్రయివేట్ దుకాణాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని, గోదాములలో యూరియా ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోపిడీ చేసే విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని, సమయానికి యూరియాను అందించకపోవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు సాగుకు అనుగుణంగా యూరియాను పంపిణి చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఎంజీయూ టీపీడీఎంఏ నూతన కమిటీ ఎన్నిక



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నూతన కమిటీని బుధవారం చౌటుప్పల్ లో జరిగిన సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంజీయూ టీపీడీఎంఏ అధ్యక్షులుగా తీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి (స్పందన డిగ్రీ కళాశాల- సూర్యాపేట), ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.సత్యం గౌడ్(శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల- మోత్కూర్), కోశాధికారిగా సుదినమోని హనుమంతు యాదవ్(భారతి డిగ్రీ కాలేజ్- మాల్), ఉపాధ్యక్షులుగా మెండు వెంకటరెడ్డి, సుభాష్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.శంకర్, కమిటీ సభ్యులుగా నాగేందర్ రెడ్డి, సైదారావు, భాస్కరరావు, సుభాష్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీకుళ్ళ శ్రీనివాసరెడ్డి, సిహెచ్.సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి తమను ఆదుకోవాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందకపోవటం వల్ల విద్యార్థులతో పాటు యాజమాన్యాలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేట్ కళాశాలల యాజమాన్యంతో జరిపిన చర్చలలో పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామని చెప్పారు. నూతన కమిటీని స్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ కార్యదర్శి యాడ రామకృష్ణ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామారావు, స్టేట్ ఈసీ మెంబర్ నరేందర్ రెడ్డి తదితరులు అభినందించారు.

### అనుమతులు లేని కోచింగ్ సెంటర్లపై

## చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని భీమ్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మంద కమలాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈఓ కార్యాలయంలో అనుమతి లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అనుమతులు లేకుండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను కోచింగ్ పేరుతో ఎలాంటి కనీస సౌకర్యాలు లేని ఇరుకు గదులలో నిర్బంధ విద్యను బోధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు దూరంగా ఉంచి వారి భవిష్యతును అంధకారం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థులందరు పాఠశాల్లలోనే విద్యను అభ్యసించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు యశ్వంత్, సిద్దు, రిషి, వినయ్, తరుణ్, నాగతేజ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుండి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 విజయదశమి వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం ఆ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక అవతారంలో అమ్మవారు కనకదుర్గమాతగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. అలంకరణకు సహకరించిన భక్తులకు కుంకుమ పూజలతో పాటు ఉదయం, సాయంత్రం చండీ హోమం, రుద్ర హోమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. 11 రోజులపాటు దేవాలయంలో కలశం ఏర్పాటు చేసి భవాని దీక్ష పూజలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిరోజు సుహాసిని పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నపూర్ణాదేవి అలంకరణ రోజున అన్నదాన కార్యక్రమం, సరస్వతీ దేవి అలంకరణ రోజున ఉదయం చిన్నారులకు అక్షరాభ్యాసం, సాయంత్రం విద్యార్థుల విద్యాభివృద్ధికి సరస్వతి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అక్టోబర్ 2న విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శమీపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, ముదిరెడ్డి లింగారెడ్డి, తోట లక్ష్మి నంసయ్య, కక్కిరేణి పద్మ,కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, కంచర్ల లీల, బచ్చు నీరజ, ముదిరెడ్డి ప్రభావతి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమి రజిని



వేములపల్లి సెప్టెంబర్ 19 (జనంసాక్షి)
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐసిడిఎస్ వేములపల్లి సెక్టర్ సూపర్వైజర్ పరిమి రజిని అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం రావులపెంట 3 , 1 అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోషకాహారం పై సూపర్వైజర్ పరిమి రజిని గర్భవతులు ,బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని ప్రతి రోజు చిరుధాన్యాలు, పప్పు, దినుసులు, ఆకుకూరలు, పండ్లు ,పాలు ,మాంసం, చేపలు, గుడ్లు తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు గర్భిణీలు కిషోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించి బరువు ఎత్తు తీశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, వెంకటరమణ, ఆయాలు అనిత ,సక్కుబాయి, తోపాటు తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.

## పద్మావతి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి, సెప్టెంబర్ 19(జనంసాక్షి)
భువనగిరి పట్టణంలోని పద్మావతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ మరియు ప్రైవేటు డిగ్రీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ అసిస్టెంట్ కిరణ్ మాట్లాడుతూ వృత్తి విద్య చేసిన విద్యార్థులు అనేక హాస్పిటల్స్ ల్యాబ్స్ లలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగినది. ప్రిన్సిపాల్ షీలా పరశురాం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ షఫీ మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులు చదవడం వలన జీవితంలో తొందరగా స్థిరపడగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సాయిరాం మరియు, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ఆడెపు మహేందర్ ,నాగరాజు, దేవేందర్, హేమలత, రాజకుమారి, పావనీలు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.






# బెస్ట్ ఫ్రం వేస్ట్‌లో త్రివేణి కిడ్స్ ప్రతిభ



**ఖమ్మం, (జనంసాక్షి):**
త్రివేణి విద్యార్థులు రకరకాల ఉపయోగకరమైన వస్తువులను వేస్ట్ మెటీరియల్ తో తయారుచేసేలా ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండ్లలోని వివిధ వేస్ట్ మెటీరియల్ తో అందమైన ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేసి ఈరోజు పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం గురించి త్రివేణి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఉపయోగం లేదని మనం పారేసే వస్తువులను లేదా వ్యర్థాలను తిరిగి ఉపయోగించి, వాటితో కొత్త, ఉపయోగకరమైన లేదా అందమైన వస్తువులను సృష్టించడమే బెస్ట్ ఫ్రం వేస్ట్ అని ఇది పర్యావరణాన్ని కాపాడ టానికి, వ్యర్థాలను తగ్గించడానికి, మరియు రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి ఒక మంచి పద్ధతి అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యర్థాలను ఉపయోగించి కొత్త మరియు వినూత్నమైన వస్తువులను తయారు చేయడం, వ్యర్థాలను జన సంచారక ప్రదేశాలకు పంపడాన్ని తగ్గించడం, తద్వారా పర్యావరణాన్ని రక్షించడం, పాత, పనికిరానివిగా కనిపించే వస్తువుల నుండి విలువైన వస్తువులను సృష్టించడం, ప్లాస్టిక్ బాటిళ్లను కత్తిరించి, రంగులు వేసి అందమైన కుండీలుగా, లేదా డబ్బాలుగా మార్చవచ్చు అని ఇది వ్యర్థాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడుతుంది అని మరియు వస్తువుల పునర్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది అని బెస్ట్ ఫ్రం వేస్ట్ వల్ల ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్లూరు లో ని శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయంలో 22 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి, బతుకమ్మ వేడుకలు



**కల్లూరు సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
కల్లూరు మండల కేంద్రంలో ఎన్ఎస్పి తిరువూరు క్రాస్ రోడ్డు సమీపానగల శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థా పకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు, మాణిక్యమ్మ దంపతులు శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి వివిధ రూపాల అలంకరణలతో ప్రత్యేక పూజలు 11 రోజులపాటు జరుగుతాయని అన్నారు. భక్తులు, విరాళాలు అందించిన దాతలు ప్రజలు, అధిక సంఖ్యలో అమ్మవారి ఉత్సవాలలో, బతుకమ్మ వేడుకలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టైలు, బెల్టులు, స్టేషనరీ పంపిణీ



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**
మండలంలోని దోతిగూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ హయత్‌నగర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు సుమారు రూ.20 వేల విలువైన టైలు, బెల్టులు, ఐడీ కార్డులు, పెన్నులు, పెన్సిల్స్, టీఎల్ఎం మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డి.అప్పారావు గౌడ్, కార్యదర్శి జి.మల్లారెడ్డి, సభ్యులు పగిళ్ల మల్లారెడ్డి, శ్రీనివాస్, దేవా ప్రసాద్, మాణిక్ రెడ్డి, నాగ శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, గ్రామస్తులు ముద్దం సత్యం యాదవ్, ప్రసాదం, విష్ణు, బాలం మల్లేష్ యాదవ్, బద్దం వెంకట్ రెడ్డి, బాలరెడ్డి, పగిళ్ల యాదిరెడ్డి, మల్లయ్య, ఝాన్సీ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

### కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రత్యూష

**మునగాల, సెప్టెంబర్ 19( జనంసాక్షి):**
స్వస్థ – నారి స్వశక్తి పరివార్ అభియాన్, ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రత్యూష అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాలనందు కంటి వైద్య నిపుణురాలు డా. ప్రత్యూష 51 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఇక ముందు జరిగే ఆరోగ్య శిబిరాలలో కూడా వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డా. వినయ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, హెల్త్ సూపర్వైజర్ బి జయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఫార్మసిస్ట్ శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఏఎన్ఎం పద్మ, ఆశలు జ్యోతి రమణ పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్

**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**
విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవా సమితి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన వస్తువులను అందజేసిన లయన్స్ క్లబ్ సేవా సమితిని ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. విద్యార్థులు తమ చదువుల పట్ల సందేహాలు ఏమైనా ఉంటే ఆచార్యులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





## ప్రవాసాం ధ్రునిచే క్రీడా దుస్తుల వితరణ

**ఆత్మకూరు (ఎస్) (జనంసాక్షి):**
మండల పరిధిలోని కోటపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థుల విద్యార్థులకు 50 వేల రూపాయల విలువ గల క్రీడా దుస్తులను అమెరికాలోని హరిజోనాలో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న సూర్యాపేటకు చెందిన వాసా విశ్వేశ్వరరావు దాతగా అందించారు శుక్రవారం ఉదయం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే కృష్ణయ్య తో కలిసి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా సామాజికవేత్త గుండా రమేష్ ప్రసంగిస్తూ తన విద్యార్థి అయిన వాసా విశ్వేశ్వరరావు క్రీడా దుస్తులను విరాళంగా అందజేయడం సంతోషనీయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కృష్ణయ్య సీనియర్ ఉపాధ్యాయులు పుల్లయ్య కే గురవయ్య లు మాట్లాడుతూ విద్యార్థులందరికీ సహృదయంతో క్రీడా దుస్తులు అందజేయడం అభినందనీయమని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో నూనె యుగంధర్ ఉపాధ్యాయ సిబ్బంది రమాకాంత్ అరుణ సౌజన్య ఏ శంకర్ ఫరూక్ సైదులు రేణుక పిఈటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సైదయ్య పార్థీవదేహానికి బొల్లం నివాళి



**మునగాల, సెప్టెంబర్ 19(జనంసాక్షి):**
తాడ్వాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు తండ్రి తొగరు సైదయ్య మరణానికి చింతిస్తూ సైదయ్య పార్థివదేహంపై పూలు వేసి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జడ్పిటిసి కోల ఉపేందర్ రావు, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, దొంగరి శ్రీనివాస్, ఎల్పి రామయ్య, కోట వెంకన్న, కోట ఆలీబాబా, వెంకటరామపురం గ్రామ శాఖ అధ్యక్షుడు భూషి వెంకన్న, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలన





**టేకులపల్లి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** దివ్యాంగ విద్యార్థుల కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రత్యేకంగా భవిత కేంద్రాలు, మరుగు దొడ్ల నిర్మాణాలు, పాత భవిత కేంద్రాల మర మ్మతు పనుల నిర్మాణాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా జిల్లా సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ యస్. కె. సైదులు శుక్రవారం టేకుల పల్లి మండలంలోని ఎంపీపీ ఎస్ బొమ్మనపల్లి, జి హెచ్ ఎస్ .టేకులపల్లి, ఎంపీ యుపిఎస్ భద్దు తండా పాఠశాలలో జరుగుతున్న(సి డబ్ల్యూ ఎస్ ఎన్)దివ్యాంగ విద్యార్థులకు నిర్మిస్తున్న మరుగు దొడ్ల నిర్మాణ పనులను పరిశీలించినారు. సివిల్ వర్క్స్ నాణ్యంగా ఉండేలా, త్వరగా పూర్తి అయ్యే లా చూడాలని ఇంజనీరింగ్ వారికి ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని 17 మండలాలలో కూడా నూతన భవిత కేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నా యని, అదేవిదంగా 6 పాత భవిత భవిత కేంద్రాలలో రిపేర్ పనులు జరుగుతున్నాయని, జిల్లాలోని 40 పాఠశాలలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా మరుగు దొడ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భనలో అసిస్టెంట్ ఇంజనీర్ యూసఫ్, ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు, సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

**చంద్రుగొండ,సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చిత్రలేఖనం పై పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఆత్మ నిర్భర భారత్, ఆపరేషన్ సింధూర్ అంశాల మీద చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు, సేవాపక్షం మహిళా మోర్చా మండల కన్వీనర్ గుబులోతు జ్యోతి నాయక్, సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ భోగి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు కుక్కలకు రామారావు ప్రధాన కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్ భూక్య రాంపండు కోశాధికారి జంగా సత్యనారాయణ రెడ్డి కార్యదర్శులు చిన్నం సురేష్ రసపుత్ర వందనం మరకాల రవీంద్రారెడ్డి, సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ లతా తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు

**చంద్రుగొండ,సెప్టెంబర్ 19( జనంసాక్షి ):** చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి వాలీబాల్ కోకో పోటీలకు ఎంపిక య్యారు. శుక్రవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలు నిర్వహించగా పాఠశాలకు చెందిన యెన్ మనీష్ జగన్ పి హర్షత్తులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి షాహిద్ ఆఫ్రిది, తాతారావు తదితరులు పాల్గొన్నారు.



## ఛలో ఎస్పీడి(హైదరాబాద్)ఆఫీస్ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి

**కేజీబీవీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్**

**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ఈరోజు కేబిజీవీ హాస్టల్ లో నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాల పెంపు ఖాళీ పోస్టుల భర్తీ పని బారాలు తగ్గించాలని ఈనెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్(టి యు ఎన్ సి ఐ)ఆధ్వర్యంలో ఛలో ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమం.ఈ సందర్భంగా కేజీబీవీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్,టియుసి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్,మాట్లాడుతూ కరపత్రాలను కేజీబీవీ వద్ద ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు పని భారం విపరీతంగా పెరిగిందన్నారు రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు డ్యూటీ చార్ట్ వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు ఒకవైపు ధరలు పెరుగుతుంటే వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు.గురవుతున్నారన్నారని తెలిపారు ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు 26వేలకు పెంచాలని పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు నాన్ టీచింగ్ వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదన్నారు వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల22నహైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్(ఎస్పీడీ)ఆఫీస్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారుజిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాల్లో కేజీబీవీ నాయకులు మరియు సిబ్బంది, కమల,రజినీ,సరిత,రజిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# చెవి, ముక్కు, గొంతు ఉచిత వైద్య శిబిరం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులచే (నేడు) శనివారం హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. మండలంలో గ్రామాల ప్రజలు ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని, స్వస్థనారీ కార్యక్రమంలో ప్రత్యేకంగా స్త్రీలు ఆరోగ్యాంగా ఉండాలని, స్త్రీలతోపాటు మిగతా వారందరు హెల్త్ క్యాంపుతో పాటుగా అన్ని వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యసేవలు పొందాలని వైద్యులు తెలిపారు. ఏఎన్ఎం లు, ఆశా లు, అంగన్వాడి టీచర్లు గ్రామాలలో ప్రజలకు ఈ హెల్త్ క్యాప్ గురించి తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే స్పెషల్ డ్రైవ్ వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా వ్యాక్సిన్ వేసుకోకుండా ఏవరైనా తప్పిన వారు ఉంటే వ్యాక్సిన్ వేయించుకోవాలని, పుట్టినప్పటి నుండి 16 సంవత్సరాల టీకా వరకు ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కల్లూరు సెప్టెంబర్ 19(జనం సాక్షి)** విద్యుత్ వినియోగదారులకునాణ్యమైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ లైన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో భాగంగా శనివారం విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్నట్లు ఆ శాఖ ఏఈ పి వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మున్సిపాలిటీ పరిధిలోని యుపిఎస్ స్కూల్ రోడ్డు పుల్లయ్య బంజారా రోడ్డు ఏరియాలోఉదయం 10 గంటల. నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయటం జరుగుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా క్యాంపు



**భువనగిరి రూరల్, సెప్టెంబర్ 19 ( జనంసాక్షి)** భువనగిరి మండలంలోని బొల్లే పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్పెషలిస్ట్ డాక్టర్లచే మెగా క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కంటి, ముక్కు చెవి గొంతు, చర్మవ్యాధి మరియు మానసిక వైద్యులచే పరీక్షలు చేయించి ఉచిత మందులను అందించారు. అదేవిధంగా వైద్య శిబిరానికి హాజరైన వారికి పరీక్షలు చేసి తగిన సూచనలు చేశారు.బొల్లేపల్లి ఆరోగ్య కేంద్రంలో 135 మందికి స్త్రీలను చెక్అప్ చేసి 110 మంది స్త్రీలకు పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. మహిళా ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబం అని ఈ సందర్భంగా డాక్టర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ వాసు దేవానంద్,ముక్కు చెవి గొంతు డాక్టర్ సౌజన్య,సైకియాట్రిస్ట్ డాక్టర్ సాగరిక,డాక్టర్ కౌశిక్ డెర్మటాలజిస్టాక్టర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొని శిబిరానికి హాజరైన మహిళలకు పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు చేసి మందులు అందించడంతోపాటు తగిన సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి పర్యవేక్షించారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నేరేడుచర్ల (జనంసాక్షి) : గురుపూజోత్సవం పురస్కరించుకొని నేరేడుచర్ల మండలం లో పనిచేస్తున్న వారిలో 14 మంది ఉత్తమ ఉపాధ్యాయుల కు నేరేడుచర్ల మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన తహసిల్దార్ సురిగి సైదులు గౌడ్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. నేరేడుచర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బట్టు మధు ఎల్ శ్రీనివాసరావు గౌరవ అతిథులుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలకు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. టి నారాయణమ్మ మేడారం హైస్కూల్ జె శ్రీనివాస్ ఏ అశోక్ కుమార్ దిర్శించర్ల హైస్కూల్ టి రామమూర్తి, బి బికోజి, ఎస్డి అఫ్రూన్ నేరేడుచర్ల హైస్కూల్ సిహెచ్ సరిత చింతకుంట్ల పి రవి కుమార్ బి వెంకటేశ్వరరావు వి రాజేష్ ఎన్ గోపి తేజస్విని వి రవీందర్ రెడ్డి మండల పరిధి ప్రాథమిక పాఠ శాలల నుండి సన్మానం అందుక న్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం బాలు, కట్ట పరశురాములు, టి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వై సత్యనారాయణ రెడ్డి, ఆర్ శ్రీనయ్య, ఎం సైదులు, అక్కయ్య బాబు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ సదస్సు



రామన్నపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):
రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య సాహిత్యం సమాలోచనం అను అంశంపై తెలుగు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి హాజరై సదస్సు సమావేశం ప్రారంభించి మాట్లాడారు.. పల్లెల్లో ఉంటూ చక్కని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అనేక సాహితీ సంస్థలను స్థాపించి సామాజిక సేవ చేస్తున్న డాక్టర్ కూరెల్ల విఠలాచార్య సాహిత్యంపై జాతీయ సదస్సు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కీలకోపన్యాసం గావించిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ కూరెల్ల విఠలాచార్య ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని మానవీయ విలువలతో కూడిన సాహిత్యాన్ని సమగ్రంగా తెలియజేశారు. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెల్దండ నిత్యానందరావు మాట్లాడుతూ కూరెళ్ళ సాహిత్యంలో మానవీయ విలువలు ఉన్నాయని, ఆయన స్థాపించిన గ్రంథాలయం పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆయన సాహిత్యంలాగానే వ్యక్తిత్వం కూడా చాలా గొప్పదని అన్నారు. కూరెళ్ళ సమగ్ర సాహిత్యాన్ని ఆవిష్కరించే గొప్ప ప్రయత్నం ఈ జాతీయ సదస్సు అని అన్నారు. గౌరవ అతిధులుగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర్ శర్మ మాట్లాడుతూ మానవతా విలువలకు ప్రతిరూపమే కూరెళ్ళ విఠలాచార్యయని, నిరాడంబర జీవితం గడుపుతూ ఉన్నత విలువలను కలిగి సమాజంలో ఆదర్శ ప్రాయమైన వ్యక్తిగా రాణించడం చాలా గొప్ప విషయమని అన్నారు. కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సదస్సు సంచాలకులు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, సహసంచాలకులు అద్దంకి ఆంజనేయులు, సాహితీవేత్తలు డాక్టర్ బెల్లి యాదయ్య, డాక్టర్ ఎస్ రఘు, ఎన్.వి. రఘువీర్ ప్రతాప్,బి. గోవర్ధనాచారి,డాక్టర్ పోరెడ్డి రంగయ్య, డాక్టర్ వెల్దండి శ్రీధర్ తో పాటు సుమారు 25 మంది పత్ర సమర్పకులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే సమాజ గుర్తింపు లభిస్తుంది

పెన్ పహాడ్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :
ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మండల తహసిల్దార్ ధరావతు లాలు నాయక్, ఎంపీడీవో ఏ జానయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 17 మంది ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి నకేరకంటి రవి అధ్యక్షతన నిర్వహించిన సన్మానోత్సవ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించే విద్యాబోధన ద్వారా గుర్తింపు లభిస్తుందని, కర్తవ్యం విధి నిర్వహణ, అంకిత భావం కలిగి ఉన్న వారికి సమాజంలో గుర్తింపుతో పాటు అవార్డులు వస్తాయని అన్నారు. నేటి సమాజాన్ని తయారుచేసే విద్యార్థుల భావితరాల భవిష్యత్తును మలుస గల శక్తి ఉపాధ్యాయులకి మాత్రమే ఉందన్నారు. విద్యార్థులను సన్మార్గం నడిపించాలని సూచించారు. అనంతరం జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత ఉపాధ్యాయురాలు మారం పవిత్రను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీపాద ఉపేందర్ ను సన్మానించి, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 17 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల్ నోడల్ అధికారి వస్త్రాం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ బాబు ,అంజయ్య, జమాల్ షరీఫ్, పల్స వెంకన్న, పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సహా అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శులు సంధ్యల వినోద్ నల్ల శ్రీనివాసులు, కె.శివశంకర్, ఎస్.సైదిరెడ్డి యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు, కీత వీరేందర్ బానోతు రాంజీ, టీజీఈఎస్ అధ్యక్ష కార్యదర్శులు దశరథ, సక్రు నాయక్, డిటిఎఫ్ అధ్యక్షులు ఆనంద భాస్కర్, టిపిటిఎఫ్ అధ్యక్ష కార్యదరు కాజా మొహినుద్దీన్, రమేష్, టి పి ఆర్ టి యు నాయకులు సైదబాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ

హుజూర్ నగర్ రూరల్,సెప్టెంబర్19(జనంసాక్షి):
మండలపరిధిలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ చిక్కుళ్ళ చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు 12,000 రూపాయలు విలువచేసే బ్యాగులు, నోటు పుస్తకాలు, కంపాస్ బాక్సులను మండల విద్యాధికారి సైదా నాయక్ , ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా సంస్థ పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అద్భుతమని, వారిని అభినందిస్తూ, విద్యార్థులు వారి సేవలు వినియోగించుకొని చదువులో బాగా రాణించాలని, మంచి పౌరులుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, రమేష్, బ్రహ్మం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైభవంగా నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం..

**మేళ్లచెరువు జనం సాక్షి**
మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం నందీశ్వర విగ్రహానికి, వేద పండితులైన బ్రాహ్మణోత్తములచే, అత్యంత వైభవంగా నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దాదాపు 1124 సంవత్సరాల పూర్వం నాటి ఈ దేవాలయంలో నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం భక్తులను ఆకట్టుకుంది. సమస్త దోషాలు పరిహారముకై జాతకంలో ఉండే సకల దోషాల నివృత్తికై, పిత్రు దోష పరిహారానికై, మన జాతకంలో ఉండే దోషాల పరిహారం కొరకు, దేవాలయంలో విశేష పంచామృత రుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని, ఆలయ అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ కొంకపాక ధనుంజయ శర్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమషనర్ కే భాస్కర్, పాలకవర్గ కమిటీ చైర్మన్ శాంగంరెడ్డి శంబిరెడ్డి,, ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు..

# మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన



**రామన్నపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పిం చారు. విద్యార్దులు దసరా సెలవుల సందర్భంగా ఇం టికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్దులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
మండల పరిధిలోనీ అనాజీపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ, రేషన్ కార్డుల పంపిణీ చేసినవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు వెంపటి జ్యోస్నా వెంకటేశ్వర్లు, ఆడెపు సుజాత నాగయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు కొత్తగా మంజూరైన లబ్దిదారులకు రేషన్ కార్డులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెడిమేలపు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, కరీం,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేటి బిక్షం రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య శివ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అనుములపురి శ్రీనివాస్, భారత్ రెడ్డి, వెంకటనర్సు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు...